



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 06-09-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 297 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## తల్లిదండ్రులు జన్మనిస్తే వారికి

# భవితనిచ్చేది గురువు

- టీచర్లను రెచ్చగొట్టేందుకు ప్రతిపక్షం ప్రయత్నిస్తోంది
- ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు హాజరైన సీఎం జగన్



**అమరావతి, (విజయభాను న్యూస్) :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం. ఈ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోని ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే వారికి భవితనిచ్చేది గురువు అని సీఎం జగన్ పేర్కొన్నారు. జ్ఞానాన్ని పంచి, నడత నేర్పించే పూజ్య గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. కాగా దేశానికి మొదటి ఉప రాష్ట్రపతి, రెండో రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ తత్వవేత్త, రాజనీతి శాస్త్రజ్ఞుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో విజయవాడలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు సీఎం జగన్ హాజరయ్యారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి సీఎం జగన్ నివాళులు అర్పించారు. భారత మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్



జయంతి సందర్భంగా విజయవాడలోని 'ఎ' కన్వెన్షన్ సెంటర్‌లో ఏపీ ప్రభుత్వం నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు.

డాక్టర్ సర్వే రాధాకృష్ణ విగ్రహానికి సీఎం నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ, విద్యార్థులను

తరువాయి 2లో..

## ఘనంగా గురు పూజోత్సవం వేడుకలు

### పలువురు ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు, సన్మానాలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు వి ఎం ఆర్ డి ఎ బాలల ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం గావించారు. ఈ కార్యక్రమానికి నగర మేయరు,గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ జె. సుబధ్ర , జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, MLA వాసుపల్లి గణేష్, MLA లు పండుల రవీంద్ర బాబు, వరుదు కళ్యాణి, వి. ఎం ఆర్ డి ఎ ఛైర్ పర్సన్ అక్కరమాని విజయ నిర్మల, పలు కార్పొరేషన్ల ఛైర్మన్ లు, ఛైర్ పర్సన్ లు, జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్ పలువురు ఉపాద్యాయులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భముగా జిల్లా కలక్టరు డా. ఎ. మల్లికార్జున మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం జరుపుకోవడం సంతోషంగాఉందని అన్నారు. గురుపూజోత్సవం సందర్భముగా ఉపాద్యాయులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి ఒక్కరికి మొదటి గురువులు తల్లి దండ్రులు అన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణ ఎన్నో రంగాలలో ప్రతిభను చూపారని, తత్వవేత్త, ఉపాధ్యాయుడు, ఉపరాష్ట్రపతి ఇలా ఎన్నో ఉన్నత మైన పదవులను అలంకరించారు. అన్నింటిలో వారికి అత్యంత ఇష్టమైనది, సంతృప్తి ఇచ్చినది ఉపాద్యాయ వృత్తి అని తెలిపారన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో

తరువాయి 2లో..

## టీచర్ పోస్టుల భర్తీని అప్పుకోసం తాకట్టుపెట్టినా ప్రశ్నించొద్దా?



అమరావతి, (విజయభాను న్యూస్) : గురువును దైవంగా భావించే సమాజం మనదని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. పిల్లలను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దుతున్న గురువులందరికీ ఆయన 'టీచర్స్ డే' శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ఉపాధ్యాయుల పట్ల వైకాపా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును చంద్రబాబు తప్పుబట్టారు. గౌరవ స్థానంలో ఉండే ఉపాధ్యా యులు ప్రభుత్వ కక్షసాధింపునకు గురవుతుండటం దురదృష్టకరమన్నారు. ఉపాధ్యాయులపై బోధనేతర పనులతో ఒత్తిడి తెచ్చి విద్యా ప్రమాణాలను నాశనం చేస్తున్నా మాట్లాడకూడదంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సీపీఎస్ రద్దు కోసం అడగకూడదా పాఠశాలల విలీనం పేరిట విద్యను బాలబాలికలకు దూరం చేస్తుంటే మాట్లాడకూడదా? ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీని అప్పు కోసం తాకట్టు పెట్టినా నోరెత్తకూడదా'' అని చంద్రబాబు నిలదీశారు. విద్యాశాఖలో సంస్కరణల పేరిట తెచ్చిన సంక్షోభానికి రాష్ట్ర ప్రభుత్వం తెరదించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యను అందించే గురువుల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లోని మూడు జిల్లాల్లో ఏకకాలంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు సోదాలు నిర్వహించారు. 2017లో విశాఖకు చెందిన నర్సింగ్ విద్యార్థిని అదృశ్యం కేసులో హైదరాబాద్, హనుమకొండ, కృష్ణా జిల్లాల్లో ఏక కాలంలో ఎన్ఐఏ అధికారులు సోదాలు చేశారు. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలపై హైదరాబాద్‌లోని చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి ఇంట్లో 5 గంటలపాటు సోదాలు నిర్వహించి.. పుస్తకాలు, జ్యోతికి సంబంధించిన డైరీలను స్వాధీనం చేసుకున్నారు. కృష్ణా జిల్లాలోని సంఘం కో-కన్వీనర్ రాధ,

తరువాయి 4లో..

### ఉపాధ్యాయులు ఎంత నలిగిపోతున్నారో

## అర్థమవుతోంది

**జనసేన అధినేత పవన్ కల్యాణ్**



**అమరావతి,** (విజయభాను న్యూస్) : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులకు వినమ్రంగా ప్రణామాలు అర్పిస్తున్నట్లు జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఒక దేశం, ఒక జాతి భవితవ్యానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని తాను విశ్వసిస్తానని తెలిపారు. ఉపాధ్యాయుడిగా ప్రస్థానాన్ని ప్రారంభించి సర్వోన్నతమైన రాష్ట్రపతి పదవి అలంకరించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గురువులందరితో పాటు సర్వేపల్లిని గౌరవించుకున్నట్లేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకుల పతిగా ఆయన పని చేయడం తెలుగువారికి దక్కిన భాగ్యమన్నారు. నెల్లూరులో తనకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు ఇప్పటికీ తన బాల్య స్నేహితుల ద్వారా తన

తరువాయి 4లో..

## ప్రజారవాణా వాహనాల్లో జివిఎంసి కార్యాలయానికి చేరుకున్న నగర మేయర్



విశాఖపట్నం,(విజయభాను న్యూస్) : కాలుష్య నియంత్రణలో భాగంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోనికి ఎటువంటి వాహనాలకు అనుమతి లేనందున నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సోమవారం ఉదయం ఆరిలోవ లోని క్యాంప్ ఆఫీస్ నుండి నడుచుకుంటూ అక్కడకు దగ్గరలో ఉన్న బస్టాప్ కి చేరుకొని బస్సులో ప్రయాణించి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని ''స్పందన'' కార్యక్రమంతో పాటూ ఇతర కార్యక్రమాలు నిర్వహించి అనంతరం బస్సు లో తమ క్యాంప్ ఆఫీస్ కు చేరుకున్నారు.




# భారత్‌ను విశ్వగురువుగా నిలపండి

### - ఏఐసిటిఈ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ద చంద్రశేఖర్

### - ఘనంగా భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానోత్సవం



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : భారత దేశాన్ని విశ్వగురువుగా నిలపడానికి ఆచార్యులు కృషి చేయాలని అఖిలభారత సాంకేతిక విద్య మండలి(ఏఐసిటిఈ) చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ద చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నూతన విద్య విధానం 2020ని అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ ముం దంజలో ఉందన్నారు. విశాఖలో తీర ప్రాంత ఆధారితంగా జరిగే క్రీడలను నిర్వహించాలన్నారు, తద్వారా అంతర్జా తీయ గుర్తింపు లభిస్తుందన్నారు.. వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఎంతో అవసరమన్నారు. పరిశ్రమలను

తరువాయి 4లో..

# దేశంలో 0.5 శాతం మరణాలకు సూక్ష్మపోషకాల లోటు కారణం

## గీతం వర్క్‌షాప్‌లో డబ్లుఇసి చైర్‌పర్సన్ డాక్టర్ సురేఖ




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : దేశంలో 0.5 శాతం మరణాలకు సూక్ష్మ పోషకాహారం సరైన స్థాయిలో తీసుకోక పోవడం ప్రధాన కారణమని ముఖ్యంగా పోషకాహర లోపాలు బాలలు, మహిళల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని గీతం విమెన్ ఎంపర్‌మెంట్ సెల్ (డబ్ల్యుఇసి) ఛైర్ పర్సన్, బయోఇన్ఫర్మేటిక్స్ నిపుణురాలు డాక్టర్ సురేఖ చల్లా పేర్కొన్నారు. పోషకాహర వారోత్సవాలలో భాగంగా సోమవారం తేది: 05-9-2022న నిర్వహించిన వర్క్‌షాప్‌లో అమె ప్రసంగించారు. కేంద్ర కుటుంబ ఆరోగ్య సంక్షేమ మంత్రిత్వశాఖ జరిపిన సర్వేల ప్రకారం 6 నుంచి 59 నెలల మధ్య బలాలు, 15 నుంచి 49 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలలో రక్త హీనత అధికంగా ఉన్నట్లు గుర్తించారని డాక్టర్ సురేఖ తెలిపారు. పోషకాహారం ముఖ్యంగా జింక్, బి12, విటమిన్"ఎ" లోపాలు గల వారిలో మెదడు అభివృద్ధి చెందక పోవడం, శరీరంలో ఎదుగుదల మందగించడం, హార్మోన్ల సమస్యలు తలెఎత్తుతాయని అమె పేర్కొన్నారు.బాలలకు, మహిళలకు పోషకాహారం తగినంత ఇవ్వడం ద్వారా దేశ విద్యా, ఆర్థిక, ఆరోగ్య రంగాలలో ప్రమాణాలు పెరుగుతాయన్నారు.

గీతం విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ స్వాతి చిక్కాల మాట్లాడుతూ పోషకాహారంపై అవగాహనలేక పరిశుభ్రత లేని ప్రాంతాలలో విక్రయించే తినుబండారాలపై బాలలు ఆసక్తి పెంచుకుని అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. విటమిన్‌లు, సూక్ష్మపోషకాలు అధికంగా ఉండే తాజాపండ్లు, కూరగాయలతో పాటు చిరుధాన్యాలతో చేసిన మాల్ట్‌లను తీసుకోవడం ద్వారా పోషకాహర లోపాలను అధిగమించవచ్చునని తెలిపారు. సరైన పోషకాలు లభిస్తే బాలలలో మహిళలలో అనారోగ్యాలకు అడ్డుకట్ట వేయవచ్చునన్నారు. ఈ సందర్భంగా మహిళలకు పోషకాహర తయారీ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

### జనసైనికుడు కుటుంబానికి

# జన సైనికులు ఆర్థిక సహాయం



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : జన సైనికుడు కుటుంబానికి జనసైనికులు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని పూడిమడక జనసేన పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మేరుగు ప్రవీణ్ కుమార్ అన్నారు . ఇటీవల మృతి చెందిన పూడిమడక శివారు కొండపాలెం గ్రామానికి చెందిన జనసైనికుడు మేరుగు రాజు కుటుంబానికి ఆదివారం లోవపాలెం గ్రామానికి చెందిన మత్స్యకార జనసైనికులు 26 వేలు ఆర్థిక సహాయం అందించారు . ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ , జనసేన పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా మృతుని కుటుంబానికి జనసేన పార్టీ నుండి 5 లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు మైలపల్లి కాశీరాం , చోడిపల్లి నూకరాజు తదితర జనసైనికులు ఉన్నారు .

# ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి



మధురవాడ (విజయభాను న్యూస్) : కేంద్ర ప్రబుర్వం ఆదేశాలు మేరకు ప్రతీ ఓటరు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని విశాఖ జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధి, టీడీపీ 6వ వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఆదివారం జీవీఎంసీ జోన్ 2 పరిధి 6వ వార్డు పిఎం పాలెం బేతని స్కూల్ లో వాట్స్ యాప్ ద్వారా ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ కార్డును ఆధార్‌తో లింకు చేసుకోవాలని, ఈ ప్రక్రియ కి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

# కేవిఆర్ క్యాటరింగ్స్ ఆధ్వర్యంలో అన్నదానం



మధురవాడ (విజయభాను న్యూస్) : గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం కేవిఆర్ క్యాటరింగ్స్ అధినేత గరే గురునాథ్ ఆధ్వర్యంలో పలు చోట్ల భారీ అన్న సంతర్పణలు నిర్వహించారు. రేవళ్ళపాలెం లో సౌజన్య స్వీట్స్ మరియు కే వి ఆర్ ఆధ్వర్యంలో అలాగే పిఎం పాలెం లో పలు చోట్ల అన్న సంతర్పణలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గరే గురునాథ్ మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతీ సంప్రదాయాలను పెంపొందిస్తాయని, ప్రతీ సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వేలాదిమందికి అన్నదాన కార్యక్రమాలను ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఇటువంటి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఆ గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యలతో, సుఖసంతోషాలతో ఉండాలన్నారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో రెడ్డి సత్యన్నారాయణ, హ్యాండ్స్2హెల్ప్ చిన్ని, పోతిన వెంకటేష్, సంజీవ్, నాగోతి రమేష్, దుక్క గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసిలో "స్పందన" కార్యక్రమం నిర్వహణ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "స్పందన" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఉదయం 11.00 గంటల నుండి నిర్వహించారు. "స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 77 ఫిర్యాదులు: "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 2, రెండవ జోనుకు 17, మూడవ జోనుకు 26, నాలుగవ జోనుకు 8, అయిదవ జోనుకు 11, ఆరవ జోనుకు 6, ఎనిమిదవ జోనుకు 2, మెయిన్ ఆఫీసునకు 5, మొత్తము 77 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా విభాగానికి 3, రెవెన్యూ కు 8, ప్రజారోగ్యానికి 5, టౌన్ ప్లానింగ్ కు 35, ఇంజినీరింగ్ కు 14, యుసిడికి 10, హార్టికల్చర్ కు 1, ఎడ్యుకేషన్ కు 1 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, సిసిపి సురేష్, జెడి(అమృత్) విజయ భారతి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, డిసిఆర్ ఫణిరాం, ఎడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, ఎఫ్.ఎ ఎ.ఓ మాలికాంబ, డిపిఓ చంద్రిక, అందరు పర్యవేక్షక ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జివిఎంసి బడ్జెట్ ప్రతిపాదనలపై

# కమిషనర్ సమీక్ష



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2023- 24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ యొక్క ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో

బడ్జెట్ రూపకల్పన పై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023-24వ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ రూపకల్పన, ప్రతిపాదనలు తదితర అంశాలకు అధికారులను అడిగి తెలుసుకున్నారు. బడ్జెట్ రూపకల్పన లో జాగ్రత్తలు పాటించి రూపొందించుటకు అన్ని చర్యలు తీసుకోవాలని, ఇంజినీర్లు, రెవెన్యూ అధికారులు రాబడి, ఖర్చు విషయంలో రికార్డుల పరంగా ఖునంగా పరిశీలించి రూపొందించాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరం ఆధారంగా ఈ ఆర్థిక సంవత్సరం అదనంగా పెట్టబోయే ఖర్చు, వాటి వివరాలు అన్ని బడ్జెట్ లలో రూపోదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శాఖాధిపతులందరూ పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

### తల్లిదండ్రులు జన్మనిస్తే వారికి

# భవితనిచ్చేది గురువు



తీర్చిదిద్దడంలో కీలక పాత్ర గురువులదేనన్నారు. విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. ముఖ్యమంత్రిగా విద్యాశాఖపైనే ఎక్కువ సమీక్షలు చేశానన్నారు. "ఉపాధ్యాయులకు శిఖరం వంటి వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్. సాన పట్టకపోతే వజ్రమైనా కూడా రాయితోనే సమానం. విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉంది. విద్యార్థుల్లోని ప్రతిభను ఉపాధ్యాయులే వెలికితీస్తారు. నాకు విద్య నేర్పిన గురువులకు రుణపడి ఉంటాను. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో అనేక చర్యలు చేపట్టాం. విద్యా రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీపడే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్ తరాలకు అవసరమైన అందిస్తున్నాం" అని సీఎం అన్నారు.

**ఉపాధ్యాయులకు పురస్కారాలు**

రాష్ట్రంలోని 176 మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను సీఎం జగన్ ప్రదానం చేసి సత్కరించారు. పాఠశాల పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, గురువు జాతి గౌరవాన్ని లోకానికి చాటి చెప్పిన భారతదేశ రెండో రాష్ట్రపతి,మేధావి,విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ జయంతిని ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించిందన్నారు. ప్రతి యేటా సెప్టెంబర్ 5న గురువులను గౌరవించుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు.ఈ నేపథ్యంలో గురువు గొప్పదనం, ఉపాధ్యాయ దినోత్సవం విశిష్టత తెలుసుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించే గురువును దైవం కంటే మిన్నగా ఆరాధించే సంస్కృతి మనదన్నారు.సర్వేపల్లి తనకు కృష్ణుడితో సమానమని జాతిపిత మహాత్మా గాంధీ కీర్తించారన్నారు. హృదయాన్ని, మేధను సమపాళ్లలో పండించిన ప్రజ్ఞాశాలిగా, తత్వశాస్త్రానికి సాహిత్య మాధుర్యం చేకూర్చిన మహా రచయిత రాధాకృష్ణన్ సేవలు చరిత్రలో నిలిచాయన్నారు . ఆధునిక సమాజానికి ఎలాంటి గురువు అవసరమో,గురువు ఎలా ఉండాలో ఆయన స్వీయచరిత్రలో స్పష్టంగా వివరించారన్నారు. రాధాకృష్ణన్ ను స్ఫూర్తిగా తీసుకొని,, నేటి పిల్లలను పావన నవజీవన బృందావన నిర్మాతలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయ సమాజంపై ఉందన్నారు..విధ్యా బోధనలో కొనసాగుతున్న ఉపాధ్యాయ, అధ్యాపక,ఆచార్యులకు..విద్యా సంస్థల నిర్వహణలో ముఖ్య భూమిక వహిస్తున్న ప్రధానోపాధ్యాయులకు,ప్రిన్సిపాల్స్ కు స్పీకర్ తమ్మినేని సీతారాం ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, బొడ్డేపల్లి రమేష్ కుమార్, దుంపల శ్యామలరావు పొడుగు శ్రీను, బోడ్డేపల్లి రమణమూర్తి, మామిడి రమేష్, కుసుమంచి శ్యాంప్రసాద్, బొర చిన్నం నాయుడు,చిన్నారావు, మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

**టీచర్లను రెచ్చగొట్టేందుకు ప్రతిపక్షం ప్రయత్నిస్తోంది**

టీచర్లను సైతం రెచ్చగొట్టేందుకు ప్రతిపక్షం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎల్లో మీడియా కూడా రెచ్చగొట్టేలా కుట్రలు చేస్తోందన్నారు. విజయవాడలో ఏపీ ప్రభుత్వం నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పేదలు మంచి చదువులు చదవాలనేదే సంస్కరణల లక్ష్యమన్నారు. అని రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉండేలా మార్పుల దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందిండచమే కాకుండా మెనులో మార్పులు చేశామన్నారు. టీచర్లు తమ పిల్లల్ని ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఎవరూ అడక్కపోయినా టీచర్ల పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాం. ఎస్జీటీలను స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోట్ చేశాం. ఉద్యోగుల పెన్షన్ల విషయంలోనూ చిత్తశుద్ధితో? పనిచేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టే ఉద్దేశం తమకు లేదన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర గురువులదేనన్నారు. విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. ముఖ్యమంత్రిగా విద్యాశాఖపైనే ఎక్కువ సమీక్షలు చేశానని సీఎం అన్నారు.

"ఉపాధ్యాయులకు శిఖరం వంటి వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్. సాన పట్టకపోతే వజ్రమైనా కూడా రాయితోనే సమానం. విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉంది. విద్యార్థుల్లోని ప్రతిభను ఉపాధ్యాయులే వెలికితీస్తారు. నాకు విద్య నేర్పిన గురువులకు రుణపడి ఉంటాను. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో అనేక చర్యలు చేపట్టాం. విద్యా రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీపడే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్ తరాలకు అవసరమైన అందిస్తున్నాం. పెద్ద చదువులకు పేదరికం అడ్డు రాకూడదు. నాణ్యమైన చదువులు అందరికీ అందుబాటులో ఉండాలి. గత ప్రభుత్వ చర్యలు విద్యను పేదలకు దూరం చేశాయని" సీఎం అన్నారు.

# ఘనంగా గురు పూజోత్సవం వేడుకలు

ఏదో ఒక సమయంలో ఉపాద్యాయుడి పాత్ర పోషిస్తారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అత్యధికంగా నిధుల ను కేటాయించారన్నారు. నాడు నేడు క్రింద పాఠశాల భవనాల ను, మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించడం జరిగిందన్నారు. విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఇంకా కృషి చేసి జిల్లాలో విద్వారంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. నగర మేయరు గొలగాని హరి వేంకట కుమారి మాట్లాడుతూ ఒక వ్యక్తి ప్రస్తుతం ఎంత గొప్ప స్థాయిలో ఉన్నా దానికి కారణం వారి ఉపాధ్యాయులే అని అన్నారు. సమాజంలో కీలక బాధ్యత ఉపాద్యాయులదే అని, తల్లి తండ్రుల తర్వాత పిల్లల పట్ల అంత బాధ్యత ఉపాద్యాయులదే అన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణగారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని ఉపాద్యాయులకు సూచించారు.ఎం ఎల్ సి రవీంద్ర బాబు మాట్లాడుతూ విద్యవలననే ఇక్కడ ఉన్న వారందరము ప్రస్తుత స్థాయికి చేరుకున్నామన్నారు. ఉపాద్యాయ వృత్తి ఎంతో పెయిన్ తో కూడిన వృత్తి అన్నారు. జీవితంలో ప్రతి దశలో ఉపాద్యాయుడు ఉంటారన్నారు.జీవితంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలన్నింటిని నాడు నేడు క్రింద అభివృద్ధి పరచిందనితెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంకా జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ జె. సుబద్ర , MLA వాసుపల్లి గణేష్, వరుదు కళ్యాణి, వి. ఎం ఆర్ డి ఎ ఛైర్ పర్సన్ అక్కరమాని విజయ నిర్మల తదితరులు ప్రసరిగించారు. కార్యక్రమం లో ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి పలు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భముగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం జిల్లా కలెక్టర్, నగర మేయరు, ఎంఎల్ సి లు, ఇతర ప్రముఖులు సన్మానం గావించారు.

# వంశీరెడ్డి ఆధ్వర్యంలో కుంకుమ పూజలు

గాజువాక (విజయభాను న్యూస్) : గణపతి నవరాత్రుల పురస్కరించుకుని జీవీఎంసీ 74 వ వార్డు పరిధి టీజీఆర్ నగర్ లో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో ఆ వార్డు మహిళలచే కుంకుమ పూజ నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి కమిటీ ఆహ్వానం మేరకు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు తిప్పల వంశీరెడ్డి పాల్గొని గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల తర్వాత గణపతి స్వామి వారి కరుణాకటాక్షాలతో నవరాత్రులను అందరూ కలిసి ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. ప్రజలందరిపై స్వామివారి కరుణాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షిం చారు. ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో సుఖసంతోషాలతో జీవించాలని గణపతి స్వామి వారిని వేడుకున్నానన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ అనుసమరాధన కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం జీవీఎంసీ 75, 65 వార్డులో కూడా అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, దుర్గ కుమారి, సునీత, మంగ, ఉమా, సంధ్య, తరుణ టీచర్, ఝాన్సీ, రూప, సత్తిబాబు, సాయి, వంశీ, యశ్వంత్, మోహన్, పూజిత, 74 వ వార్డు ముఖ్య నాయకులు, గుడి కమిటీ, యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాధన స్వీకరించారు.



# ఎంఈఓతో పాటు హెచ్ఎంలకు ఉత్తమ అవార్డులు



దేవరాపల్లి,(విజయభాను న్యూస్) : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎంఈఓ గా దేవరాపల్లి మండల విద్యాశాఖా ధికారి సిహెచ్ రవీంద్ర బాబుకు, ఉత్తమ ప్రధానో పాధ్యాయునిగా దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం బి చంద్రశేఖర్ కు వీరికి జిల్లాస్థాయి ఉత్తమ అవార్డులు దక్కాయి.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సోమవారం అనకాపల్లిలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు భీశెట్టి సత్యవతి, జిల్లా కలెక్టర్ రవి పటానశెట్టి, జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందు కున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులకు పిల్లలు జన్మనిస్తే వారికి భవితనిచ్చి ఉన్నతమైన స్థానంలో నిలిపేది గురువు లేనని అన్నారు. గత మూడేళ్లుగా పాఠశాల అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఈ అవార్డుకు చేశారని అన్నారు. వీరిని పూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా పాఠశాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని వారు సందర్భంగా కోరారు.

ఈ అవార్డుకి ఎంపికైన సందర్భంగా దేవరాపల్లిమండల ప్రజలు, గ్రామ పెద్దలు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ సందర్భంగా అభినందించారు.

# గ్రంథాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండల కేంద్రంలోని సబ్బవరం శాఖా గ్రంధాలయం లో గ్రంధాలయ అధికారి పి. వి. రమణ గారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా మాజీ రాష్ట్ర పతి సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న గోటివాడ సామ్రాట్ కుమార్ మాట్లాడుతూ దేశానికి రైతు, సైనికుడు ఎంత ముఖ్యమో ఉపాధ్యా యులు కూడా అంతే ముఖ్యమని దేశానికి మంచి భవిష్యత్తు తరాలను అందించాలంటే ఉపాధ్యాయులు కీలక భూమిక వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.ఎన్.బి. కుమారి,సింహాద్రి, చిన్నారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషకాహార మహోత్సవాలు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ దింసరాయి గ్రామ అంగన్వాడి కేంద్రం లో పోషకాహార మాసోత్సవాలు సూపర్వైజర్ జే. టీ.ఎన్. జ్యోతి,అంగన్వాడి కార్యకర్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సెక్టార్ సూపర్వైజర్ మాట్లడుతూ గర్భవతు లకు, బాలింతలకు, పిల్లలకు ఫోషకాహారం గూర్చి వివరించారు.7 వ నెల వచ్చిన పాపలకు అన్నప్రాసన వేడుక నిర్వహిం చారు. ఏ వయస్సు పిల్లలకు ఎంత మోతాదు పౌష్ఠికాహారం పెట్టాలో చెప్పారు. రక్తహీనత ఉన్న గర్భవతు లకు అవగాహన కల్పించి ముందుగానే ఆసుపత్రి ప్రసవాలకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమం లో అంగన్వాడి కార్యకర్తలు ఎస్. గంగమ్మ, కె. మహాలక్ష్మి, ఎస్. దీన లబ్ధిదారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## యూత్ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా

# వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ సాగరతీరంలో వినాయచ చవితి నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగు తున్నాయి. ఏటా ప్రతిష్టాత్మకంగా మహోత్స వాలను నిర్వహిస్తున్న నిర్వాహకులు ఈ సారి కూడా అత్యంత ఘనంగా జరుపుతున్నారు. విగ్రహాలను ప్రతిష్టిం చడమే కాకుండా సేవ కార్యక్రమాలను నిర్వహించడంలోనూ నిర్వాహ కులు ప్రముఖ పాత్రను పోషిస్తున్నారు. నగరంలో శంకర్ నగర్ యూత్ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాదవధార వద్ద అత్యంత ఘనంగా గత 15 ఏళ్లుగా జరుగుతున్న ఉత్సవాల్లో బాగంగా ఈ సారి కూడా విగ్రహాన్ని ఏర్పాటు చేసి అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు డబ్బీరు కుమారస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్లు గా ఇక్కడ కన్నులపండుగ వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తారనీ ప్రతి ఏడాది నాయొక్క సహాయ సహకరాలు వుంటాయని అని అన్నారు. అలాగే శనివారం రోజున కన్నులపండుగగా నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర్ నగర్ యూత్ కమిటీ ఆర్గనైజనర్ సాయి కిరణ్, సాంబ, అప్పల నాయుడు, మోహన్, సంతోష్ కుమార్, బాబ్జీ తది తరులు పాల్గొన్నారు.

## 27వ వార్డులో పలు వినాయకుని మండపాలను సందర్శించి

## పూజా కార్యక్రమాలు నిర్వహించిన వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నిర్వాహకులు ఆహ్వానం మేరకు 27వ వార్డ్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో శ్రీ సిద్ధి వినాయక చవితి మండపాలును స్థానిక వార్డ్ కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దొండపర్తి దేవాంగుల వీధి, పాలికల వారి వీధి, బాగి వారి వీధి, శంకరమఠం ప్రాంతంలో ఐ. ఎస్.బి. కోలనీలో ఆటో స్టాండ్ వద్ద, సచివాలయం వద్ద విగ్రహాలు, భగత్ సింగ్ కోలనీలో ఆటో స్టాండ్ వద్ద, శ్రీనగర్ డే & నైట్ హాస్పిటల్ రోడ్డులో, సిమెంటు రోడ్డులో రెండు విగ్రహాలు, అశోకనగర్ లో విగ్రహం మరియు అమర్ నగర్ లో వినాయక ఆలయం వద్ద మరో విగ్రహం వివిధ యువ జన సంఘాలు ఏర్పాటు చేసి వార్డులో ప్రతి ప్రాంతంలో వినాయకుని పూజలు చేసి ప్రతిఒక్కరిలో భక్తిభావం పెంపొందిచడం హర్షదాయ కమని యువజన సంఘాలు ఎంతో భక్తి శ్రద్ధలతో చేస్తున్న కార్యక్రమాల్లో తన వంతు సహాయం ఎప్పుడు ఉంటుంది అని యువకులు అందరూ ఐకమత్యంగా ఉండి భక్తి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డ్ టీడీపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి అల్లూరి సత్యనారాయణ రెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, పాలికల సింహాచలం (బాబీ), సత్తిరాజు, రాంబాబురెడ్డి, కోరాడ రమణ,, సూరిబాబు, వెంకన్న, నాగేంద్ర రెడ్డి, అచ్చియ్యమ్మ, సుగుణ, సత్యవతి, నీలరాజు, ఆశిష్,చంటి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాబ్ ఆధ్వర్యంలో మాజీ సైనికుని కి సన్మానం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంతో మంది విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్, పర్సనాలిటీ డెవలప్మెంట్ విషయాల్లో నిస్వార్థంగా శిక్షణ ఇస్తున్న విశ్రాంత ఆర్మీ సు సుబెదార్ ఎం.ఎ.ఎన్. రెడ్డి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) తరపున చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఫాబ్ ప్రతినిధి సూర్య శ్రీనివాస్ ముసునూరి మాట్లాడుతూ 2014 లో ఆర్మీ నుంచి పదవీ విరమణ పొందిన ఎం.ఎ.ఎన్. రెడ్డి అప్పటినుండి వివిధ సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడమే కాకుండా, కోవిడ్ సమయంలో కొంతమంది మాజీ సైనికులతో కలసి మిలట్రీ సేవాదళం పేరుతో సేవలందించారని అన్నారు. భారత సైనిక దళంలో చేరాలనుకునే విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు వివిధ అంశాలలో ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నరని చెప్పారు. అంతే కాకుండా వారికోసం వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో మెడికల్ క్యాంపు లు నిర్వహించడంతో పాటు, దాతల సహకారంతో వారికి బూట్లు ట్రాక్ సూట్ వంటివి ఏర్పాటు చేసారని సన్మాన గ్రహీత ఎం. ఎ. ఎన్. రెడ్డి మాట్లాడుతూ ఆర్మీ నుంచి పదవీ విరమణ పొందిన తరువాత సమాజానికి ఉపయో గపడాలని, ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులలో దేశ భక్తిని పెంపొం దించడంతో పాటు, ఫిజికల్ ఫిట్నెస్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని ఎం. ఎ. ఎన్. రెడ్డి ఉచిత ఫిజికల్ ఫిట్నెస్ సెంటర్ ప్రారంభించానని, ఇందులో ఇప్పుడు 120 మంది దాకా విద్యార్థులు వున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని గుర్తించిన ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాబ్ సభ్యులు, డాక్టర్ లావణ్య కాళ్ళ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ 1,2 వార్డుల అధ్యక్షులు ఆధ్వర్యంలో

## రిటైర్డ్ హెచ్.ఎంకు సన్మానం

భీమునిపట్నం (విజయభాను న్యూస్) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సోమవారం జీవీఎంసీ 2వ వార్డు ఆదర్శనగర్ టీచర్స్ కాలనీ లో బీజేపీ 1,2 వార్డు అధ్యక్షులు శీరపు రామలక్ష్మి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు పండిట్ రిటైర్డ్ హెచ్.ఎం బులుసు వెంకటేశ్వర్లు, వారి సతీమణి కి దూస్సాలువ కప్పి సత్కరించి జ్ఞాపిక ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో మంది బాలలకు, యువతరానికి పద్య రచనలో శిక్షణ ఇచ్చారనీ, భువన విజయం లో పెద్దన్న పాత్ర 22 పదర్శనలు ఇచ్చారనీ అన్నారు. వీరికి "మధుర కవి" అన్న బిరుదు కూడా ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమం లో జనరల్ సెక్రటరీ కవిత, సీనియర్ నాయకులు తోనాంగిరాము, కరుణ ,మంగవేణి ,తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) :భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సోమవారం బీజేపీ జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ జవ్వాది లక్ష్మి మరియు ధార్మిక సెల్ కన్వీనర్ సత్తరవు వాయునందనరావుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మరియు సత్కారాలు నిర్వహించడం జరిగింది. బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్య క్షులు పి.విష్ణుకుమార్ రాజు విచ్చేసి ఉపా ధ్యాయ దినోత్సవం గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్య క్షులు రవీంద్ర మాట్లాడుతూ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటున్నామని, ఒక సాధారణ ఉపా ధ్యాయ వృత్తి నుండి అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని అధిరోహించిన మహ నీయులైనటువంటి రాధా కృష్ణన్ మహో న్నతమైన వ్యక్తి అని కొనియాడారు. మాతృభాషలోనే విద్యా భ్యాసం వలన పిల్లలకు బుద్ధి కుశలత, మనోవికాసం పెరుగుతాయని, మన మాతృ భాషకు మనం గౌరవం ఇవ్వాలని, చిన్న వయసు నుంచే పిల్లలకు సమాజం పట్ల, పెద్దల పట్ల గౌరవ భావం పెంపొందించేలా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డా. మీగడ రామలింగ స్వామి, ఆచార్య వెలమల సిమ్మన్న, డా. దామెర సూర్యారావు, రచయిత్రి స్వర్ణ లలిత, బివికె కళాశాల మాజీ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, పాలూరి లక్ష్మణ స్వామి లకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయానంద్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్విఎస్ దిలీప్ వర్మ, పాలిమేర శ్రీనివాస్ రావు, జిల్లా కార్యదర్శి ఎస్.ధానేష్, ఎస్ఆర్ఎల్ఎన్ మురళి మోహన్ రాజు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సత్యవతి, సుశీల తదితరులు పాల్గొన్నారు.



# విజయభాను సంపాదకీయం

## ఆవు-పులి కథ అందరికీ తెలిసిందే...

'కర్షక వీరుల కాయం నిండా/ కాలువగట్టే ఘర్మజలానికి/ ఘర్మజలానికి/ ధర్మజలానికి/ ఘర్మజలానికి ఖరీదు లేదోయ్' అని మహాకవి శ్రీశ్రీ చెప్పిన దానిలో 'ధర్మజల'మనేది అమ్మ పాలకూ వర్తించే గొప్ప పదం. తల్లిప్రేమకు సాటి మరేదీ రాదు. తల్లిపాలకు మరే ప్రత్యామ్నాయమూ లేదు. తల్లి పాల ప్రాధాన్యతను తెలిపే ఆవు-పులి కథ అందరికీ తెలిసిందే. అడవికి మేతకెళ్లిన ఆవు... ఓ పులికి చిక్కుతుంది. చంపేస్తానని హూంకరిస్తుంది. అలాంటి ప్రాణాపాయ స్థితిలోనూ ఆవుకు తన బుజ్జి దూడ గుర్తొస్తుంది. తల్లి మనసు తల్లడిల్లుతుంది. బిడ్డకు చివరిసారిగా పాలిచ్చి వస్తానని పులిని బతిమాలుతుంది. ఆ ఆవు చివరి కోరిక తన బిడ్డకు పాలివ్వడమే. దీన్నే భోజరాజీయంలో 'మునుమును బుట్టి నాకు నొక ముద్దుల పట్టి, యతండు పుటియే/ డెనిమిది నాళ్ళపాటిగలడింతియ, పూరియు మేయ నేరడే/ జని, కడుపార జనుడిపి చయ్యన వచ్చెద, నన్ను బోయిర/ మ్మని సుకృతంబు గట్టి కొన వన్న దయాగుణ ముల్లసిల్ల గన్' అని వర్ణించాడు కవి. అమ్మ ప్రేమకూ... అమ్మ పాలకూ జాతి భేదాల్లేవు. అన్ని జీవుల్లోనూ తల్లి తల్లే. అది శునకమైనా, వరాహమైనా, గోవైనా... ఏ జంతువైనా తన బిడ్డకు ఎంతో ఆప్యాయంగా పాలిస్తూ తన్మయత్వం చెందుతాయి.

తల్లి పాలు... కల్తీ లేనివి, కల్తీ చేయలేనివి. నవమాసాలు గర్భంలో ఉన్న బిడ్డతో ప్రేమ బంధాన్ని మరింత బలోపేతం చేసేవి. ఉద్యోగ అవసరాలు, అనారోగ్యం వంటి కారణాలతో కొందరు తల్లులు బిడ్డలకు పోతపాలు పడుతుంటారు. ఈ అవసరాన్ని కూడా సొమ్ము చేసుకునే ప్రబుద్ధులు... స్వచ్ఛమైన పాలను కల్తీ చేస్తున్న ఘటనలు కోకొల్లలు. పాలు కరువై... పొంగునీళ్లతో పసి కడుపు నింపే తల్లులకూ ఈ దేశంలో కొదవ లేదు. 70 కోట్ల మంది పేద ప్రజలున్న ఈ దేశంలో, మూడు పూటలా తినేందుకు సరైన ఆహారం కూడా లేక అర్ధాకలి జీవితాలు గడుపుతున్నారు. పౌష్టికాహార లోపంతో లక్షలాది బిడ్డలు అనారోగ్యం పాలవుతున్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా పసిబిడ్డలు తాగే పాలపై కూడా జిఎస్టీ విధించిన ఘనత మోడీ ప్రభుత్వానిది. 'బిడ్డల పాలకై / బిచ్చమెత్తు దేశంలో/ రాళ్లకు పాలిచ్చు/ కథ నశించునదెన్నడో' అంటాడు కరుణానిధి. తల్లిపాలు తాగని నవజాత శిశువులు డయేరియా వ్యాధిన పడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. డబ్బా పాలతో ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా... ఎదుగుదల తక్కువగా ఉంటుంది. అప్పుడే పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలి. ఆ పాలలో శక్తివంతమైన యాంటీబాడీలు ఉంటాయి. ఇవి బిడ్డకు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తినిస్తాయి. ముర్రుపాలు బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకా అని చెప్పొచ్చు. అలాంటి బలమైన తల్లిపాలు సరిపోక, భారతదేశంలో ఏటా లక్షమంది శిశువులు చనిపోతున్నట్లు ఐక్యరాజ్య సమితి లెక్క కట్టింది. 'ప్రేమను రంగరించి శిశు ప్రాణము నిల్పగ చాలినంతగా' పాలు అమ్మల దగ్గర లేకపోవడం ఒక కారణం.

తల్లిపాలను, కన్నీళ్లను కూడా కల్తీ చేసే కార్పొరేట్ వ్యాపార సంస్కృతికి పాలుతాగే బిడ్డలు బలవుతున్నారు. అనారోగ్యం పాలవుతున్నారు. కల్తీ పాలను అరికట్టాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తల్లి పాల విశిష్టతను తెలిపేందుకు ప్రపంచ వ్యాప్తంగా ప్రతియేటా ఆగస్టు మొదటి వారంలో 'తల్లిపాల వారోత్సవాలు' నిర్వహిస్తున్నారు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్‌లో అనేక ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం వుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. నవజాత శిశువుకు తల్లిపాలు అమృత తుల్యం. ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ పౌష్టికాహారం తల్లిపాలే. నెలలు నిండకుండా పుట్టి ఎన్‌ఐసియులో ఉన్న పిల్లలకు పీడియాట్రిక్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో మిల్క్ బ్యాంకులు ఉన్నాయి. పాలు దానం చేయాలనుకునే తల్లులు ఈ మిల్క్ బ్యాంకులకు దానం చేయవచ్చు. 'పసివగ్గు తొలి ఆరుమాసాలూ సంపూర్ణంగా తల్లిపాలమీదే ఆధారపడే క్షీరద' అని ఆయుర్వేదం చెబుతోంది. 'డబ్బా పాలు వద్దు- తల్లి పాలే ముద్దు' అనే నినాదం నలుదిక్కులా మార్మోగాలి. అప్పుడే మహాకవి జాషువా పేర్కొన్నట్లు 'అక్షయంబులైన మాతక్షీర మధురధార/ లన్నంబుగా తెచ్చుకున్న అతిథి'కి ఆహారం, ఆరోగ్యం దక్కుతుంది. అమ్మపాలే మిసిమి ప్రాయంలోనూ, ముదిమి వయసులోనూ సంజీవని.

# ఉత్తరాంధ్ర కళాకారుల ప్రతిభ ప్రశంసనీయం

**- ఘనంగా గురుశిష్య ప్రతిభా పురస్కార్ అవార్డుల ప్రధానం**



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఉత్తరాంధ్ర జిల్లాలు అంటేనే కవులు, కళాకారులుకు ప్రసిద్ధిగా పేరుగాంచిందని, అటువంటి కళాకారులను గుర్తించి గురుపూజోత్సవం రోజు సత్కరించడం ఎంతో గర్వకారణంగా ఉందని శ్రీ గణేష్ యువజన సేవా సంఘం అధ్యక్షులు, అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్లశ్రీనుబాబు కొనియాడారు. సోమవారం ఇక్కడ డాబాగార్డెన్స్ వీజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో గురుపూజోత్సవం సందర్భంగా గురుశిష్య ప్రతిభా పురస్కార్ అవార్డులను రమేష్ ఎంటర్ టైనర్ అదినేత చదల వాడ రమేష్ బాబు (, గురువు ), ఆర్టీసీ కండక్టర్ ఘాన్సీ (శిష్యురాలు) లకు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కవులు, రచయితలు, స్వచ్ఛంధ సంస్థలతో పాటు కళాకారులు పాత్ర కూడా అత్యంత ప్రశంసనీయ మన్నారు.అయితే ఆయా రంగాల్లో ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన వారిని గుర్తించి తమ సంస్థ ద్వారా సత్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా గతంలో 45 మంది మహిళా పోలీసులను సత్కరించామని, ఆ తరువాత కళాకారుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులను, స్కూల్ ఆఫ్ దియేటర్ ఆర్ట్స్ బాల కళాకారులను సత్కరించామన్నారు. ఇక గురుపూజోత్సవం సందర్భంగా ఏటా గురువులను సత్కరించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గణేష్ యువజన సేవా సంఘం గడచిన 39 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుందన్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది గాజువాకకు చెందిన రమేష్ ఎంటర్ టైనర్స్ అధినేత చదలవాడ రమేష్ బాబు(గురువు), ఆర్టీసీ కండక్టర్ ఝాన్సీ (శిష్యురాలు)లకు ఈ ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరిగిందన్నారు. వీరితో పాటు మరో 13 మంది కళాకారులను సత్కరించామని శ్రీనుబాబు వివరించారు. భవిష్యత్తులో కూడా ఆయా రంగాల్లో రాణించిన వారిని గుర్తించి గౌరవంగా సత్కరించుకోవడం జరుగుతుందన్నారు. కొంత మొత్తం ఆర్థిక సహాయం వీరికీ అందచేశారు. సన్మానగ్రహీతలు చదలవాడ రమేష్ బాబు, ఝాన్సీలు మాట్లాడుతూ తమ ప్రతిభను గుర్తించి గురుపూజోత్సవం రోజు సత్కరించి అవార్డులను అందజేసిన గణేష్ యవజన సేవా సంఘంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా అనేక మంది ప్రజల మన్ననలు మరింత పొందే విధంగా అందరి ఆశీస్సులు కోరుతున్నామన్నారు. ఇప్పటికే అనేక సంవత్సరాలుగా తమ కళాకారుల బృందం అనేక ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందన్నారు. కళాకారులు మెరుగ్గా ఉంటేనే ఆయా ప్రాంతాలు సస్యశ్యామలంగా ఉంటాయన్నారు. అయితే ప్రతిభాపాటవాలు ఉంటే ఎప్పటికైనా తమకు గుర్తింపు లభిస్తుందని చెప్పడానికి తాజాగా తమకు లభించిన ఆదరణే నిదర్శనమన్నారు. ప్రభుత్వము కూడ కళాకారులని ఆదుకోవాలని వీరు కొరారు.. ఈ సందర్భము గా రమేష్ మాస్టర్ బృందం నిర్వహించిన డాన్స్ లు అలరింఛాయి. ఈ కార్య క్రమంలో స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ నిర్వాహకుడు అర్. నాగరాజ్ పట్నాయక్, రేస్ ఈవెంట్స్ అదినేత దాడి రవి కుమార్ తదితరులుపాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ఎంత నలిగిపోతున్నారో అర్థమవుతోంది

యోగక్షేమాల గురించి తెలుసుకుంటుంటారని.. అది తెలిసినప్పుడల్లా మనసు ఆనందంతో నిండిపోతుందని పవన్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తాజా పరిస్థితులపై స్పందిస్తూ.. "ఆనందోత్సాహాలతో జరుపుకోవాల్సిన ఉపాధ్యాయ దినోత్సవం ఏపీలో కళావిహీనంగా కనిపించే పరిస్థితులు నెలకొనడం బాధ కలిగిస్తోంది. వైకాపా ప్రభుత్వం పెడుతున్న మానసిక క్షోభ, హింసకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు ఈ వేడుకలు బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నారు. తద్వారా వారు ఎంత నలిగిపోతున్నారో అర్థమవుతోంది. జ్ఞానాన్ని పంచే గురువులను వేధించిన వారందరూ చరిత్రహీనులుగా మిగిలిపోయారు. వేధింపులతో పాలిస్తున్న ఈ ప్రభుత్వానికి ఉపాధ్యాయులు కనువిప్పు కలిగించాల్సిన సమయం వచ్చిందని భావిస్తున్నా. ఉపాధ్యాయుల సానుకూల డిమాండ్లకు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుంది" అని పవన్ కల్యాణ్ అన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు

హనుమకొండలో ఉంటున్న మరో సభ్యురాలు ఇళ్లలోనూ అధికారులు సోదాలు నిర్వహించి డైరీలు, పుస్తకాలు స్వాధీనం చేసుకున్నారు. తమ కుమార్తె రాధను నర్సింగ్ చదివిస్తామని చెప్పి తీసుకెళ్లారని 2017 డిసెంబరులో విశాఖలోని పెదబయలు పీఎస్‌లో రాధ తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మావోయిస్టు అనుబంధ సంస్థ చైతన్య మహిళా సంఘం (సీఎంఎస్) నాయకులు రాధను కిడ్నాప్ చేసి బలవంతంగా మావోయిస్టు పార్టీలో చేర్చుకున్నారని రాధ తల్లి ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఎంఎస్ నాయకులు దేవేంద్ర, స్వప్న, హైకోర్టు న్యాయవాది శిల్ప, తదితరులు తమ నివాసానికి వచ్చేవారని ఫిర్యాదులో తెలిపారు. వైద్యం పేరుతో దేవేంద్ర రాధను తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో వెల్లడించారు. ఈ క్రమంలో విచారణ ప్రారంభించిన ఎన్ఐఏ అధికారులు.. గతంలోనే శిల్ప, దేవేంద్ర, స్వప్న, నరేందర్ నివాసాల్లో ఎన్ఐఏ సోదాలు జరిపింది. ఇదే కేసులో ఎన్ఐఏ అధికారులు మరోసారి సోదాలు జరుపుతున్నారు.

# భారత్‌ను విశ్వగురువుగా నిలపండి

కళాశాలలతో అనుసంధానం జరపాలని చెప్పారు. విద్యావ్య వస్థలకు అధ్యాపకులే ప్రాణమన్నారు.

పుస్తక జ్ఞానానికి, ప్రత్యక్ష జ్ఞానాన్ని జోడించాలని సూచించారు. త్వరలో అధ్యాపకులకు సైతం ఇంటర్న్‌షిప్‌లను అందించడం జరుగుతుందన్నారు. నూతన జ్ఞానాన్ని పొందడానికి నిరంతరం పనిచేయాలన్నారు.

ఉన్నత విద్య మండలి ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి మాట్లాడుతూ అధ్యాపక వృత్తి ఒక ప్రత్యేకమైన కళగా నిలుస్తుందన్నారు. దేశ భవిష్యత్తు ఆచార్యుల చేతుల్లో ఉంటుందన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అమితమైన సంతృప్తిని ఇస్తుందన్నారు. అధ్యాపకులు నిత్య విద్యార్థులేనన్నారు. కార్యక్రమంలో బ్రెయిన్ ఓ విజన్ సిఈఓ గణేష్ నాగ్, సిటో హెల్త్‌కేర్ సిఈఓ ఎస్.వి కృష్ణ ప్రసాద్, సామాజిక వేత్త కవిత నటరాజన్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రసంశలు అందుకున్న 175 మంది ఆచార్యులను సత్కరించారు.

# పంచాంగం

మాసం : భాద్రపద; తిథి : ఏకాదశి రా.12.39; పూర్వాషాఢ సా.4.47; రా.వ.1211ల 1.40.

**మంగళవారం 06-09 -2022**

a **మేషం**:హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారులకు పురోభివృద్ధి. ప్రభుత్యోద్యోగులకు విధి నిర్వహణలో ఇబ్బందులెదురవుతాయి. విద్యార్థులకు లక్ష్యం పట్ల ఏకాగ్రత కుదురుతుంది. పోస్టల్, టెలిగ్రాఫ్ రంగాలలో వారికి అనుకూలం. ప్రముఖులను కలుసుకుంటారు.

b **వృషభం** : ఆదాయ వ్యయాలు మీ అంచనాలకు విరుద్ధంగా ఉంటాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో అశ్రద్ధ కూడదు. గృహ నిర్మాణాలలో కొన్ని ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోవలసివస్తుంది. బ్యాంకింగ్ వ్యవహారాల్లో ఏకాగ్రత అవసరం. మీ తప్పిదాలను సరిదిద్దుకోవటానికి యత్నించండి. గత విషయాలు జ్ఞప్తికి రాగలవు.

c **మిథునం** :భాగస్వామిక వ్యాపారాల దిశగా మీ ఆలోచనలుంటాయి. ధనంకంటే ఆత్మగౌరవానికే ప్రాధాన్యం ఇస్తారు. కొత్త ఆలోచనలు, పథకాలతో ముందుకు సాగుతారు. స్త్రీలకు టీ.వీ చానేళ్ల నుంచి ఆహ్వానం అందుతుంది. విద్యార్థులువ బజారు తినుబండారాలు భుజించుట వల్ల అస్వస్థతకు లోనవుతారు.

d **కర్కాటకం** :ప్రింటింగ్ రంగాలవారికి అక్షర దోషాల వల్ల చికాకులు తప్పవు. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. వాహనం ఇతరులకు ఇచ్చిఇబ్బందులను ఎదుర్కొంటారు. రాజకీయ నాయకులకు ప్రయాణాలలో మెళకువ అవసరం. అదనపు రాబడి దిశగా మీ ఆలోచనలుంటాయి.

e **సింహం** : అర్థాంతరంగా నిలిపి వేసిన పనులు పునఃప్రారంభమవుతాయి. ఉద్యోగస్తులు అపరిచిత వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా మెలగవలసి ఉంటుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. ఉద్యోగస్తులకు రావలసిన క్లెయిములు మంజూరవుతాయి. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

f **కన్య** :ఆర్థిక ఒడిదుడుకుల వలన చికాకులను ఎదుర్కొంటారు. రాజకీయనాయకులు విదేశీ పర్యటనల కోసం చేసే యత్నాల్లో అడ్డంకులు తొలగిపోతాయి. ముక్కుసూటిగా పోయే మీ ధోరణి వివాదస్పదమవుతుంది. మీ పనులు, కార్యక్రమాలు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగస్తులకు కొత్త బాధ్యతలతో క్షణం తీరిక ఉండదు.

g **తుల** : స్త్రీలకు విలాస వస్తువుల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆహార, ఆరోగ్య విషయాల్లో తగు జాగ్రత్తలు అవసరం. కార్యసాధనలో ఓర్పు, పట్టుదల ఎంతో ముఖ్యమని గమనించండి. కొబ్బరి, పండ్ల, పూల, చిరు వ్యాపారులకు పురోభివృద్ధి కానవస్తుంది. సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

h **వృశ్చికం** : పెద్దల ఆహార, ఆరోగ్య విషయాల్లో మెలకువ వహించండి. కంపెనీ వ్యవహారాలు, వృత్తి వ్యాపారాల గురించి సన్నిహితులతో చర్చిస్తారు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్థత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. చిన్నతరహా పరిశ్రమల వారికి సదవకాశాలు లభిస్తాయి. మొండిధైర్యంతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు.

i **ధనుస్సు** :మీ కుటుంబీకులతో ఏకీభవించలేకపోతారు. ఏకాగ్రత లోపించటం వల్ల విద్యార్థినులు ఒత్తిడి ఆందోళనలకు గురవుతారు. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. ప్రేమికులు ఇతరుల కారణంగా చిక్కుల్లోపడే ఆస్కారం ఉంది. ఇంటా బయటా ప్రశాంతత నెలకొంటుంది.

j **మకరం** : కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో క్రమేణ నిలదొక్కుకుంటారు. శ్రమాధిక్యత, వాతవరణంలో మార్పు వల్ల స్త్రీల ఆరోగ్యం మందగిస్తుంది.

k **కుంభం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తారు. మీ కళత్ర వైఖరి మీకు ఎంతో చికాకునిస్తుంది. బంధువుల రాకతో ఊహించని ఖర్చులు అధికమవుతాయి. వాహనం అమర్చుకోవాలనే మీ కోరిక నెరవేరుతుంది.

L **మీనం** : వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. దూర ప్రయాణాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం. ఉద్యోగస్తులు అధికారుల నుండి ఒత్తిడి చికాకులను ఎదుర్కొంటారు.


# సాయిబాబా వ్రత గాథ

కోకిల అను సాధువైన స్త్రీ తన భర్త మహేష్‌తో ఒక నగరంలో నివసిస్తోంది. పరస్పర ప్రేమానురాగాలతో, అన్యోన్యంగా వారు సంసారం సాగిస్తున్నారు. అయితే మహేష్‌ది దెబ్బలాడు స్వభావం మరియు అతని మాటలతో, భాషలలో సభ్యత అను హద్దులే ఉండేవి కావు. ఇరుగు పొరుగు వాళ్లకు మహేష్ స్వభావం చాలా ఇబ్బందికరంగా ఉండేది. కానీ కోకిల చాలా శాంత స్వభావురాలైన భక్తురాలు. అపారమైన విశ్వాసంతో ఆమె సహృదయంతో... సహనంతో అన్నీ కష్టాలు సహిస్తూ వస్తుండేది. కాలక్రమంగా ఆమె భర్త యొక్క వాపారము దెబ్బతినగా సంసారం సాగడమే కష్టంగా ఉండేది. కాని మహేష్ పొద్దస్తమానం ఇబ్బందులకు గురవుతూ చీటిమాటికి భార్యతో పోట్లాడుతూ ఉండేవాడు. ఒక రోజు మధ్యాహ్నం ఒక సాధువు వారి గృహమునందు నిలిచాడు. ఆ సాధువు కోకిల వదనం చూసి బియ్యం మరియు పప్పు భిక్షం అడుగుతూ సాయిబాబా నిన్ను అనుగ్రహించు గాక అని కోకిలను దీవించాడు. కోకిల చాలా బాధపడుతూ ఈ జీవితంలో తనకు సంతోషనేది రాయబడిలేదంటూ తన విషాద గాథను చెప్పుకుంది.

కోకిల అను సాధువైన స్త్రీ తన భర్త మహేష్‌తో ఒక నగరంలో నివసిస్తోంది. పరస్పర ప్రేమానురాగాలతో, అన్యోన్యంగా వారు సంసారం సాగిస్తున్నారు. అయితే మహేష్‌ది దెబ్బలాడు స్వభావం మరియు అతని మాటలతో, భాషలలో సభ్యత అను హద్దులే ఉండేవి కావు. ఇరుగు పొరుగు వాళ్లకు మహేష్ స్వభావం చాలా ఇబ్బందికరంగా ఉండేది. కానీ కోకిల చాలా శాంత స్వభావురాలైన భక్తురాలు. అపారమైన విశ్వాసంతో ఆమె సహృదయంతో...



**9 గురువారాల వ్రతం:** ఆ సాధువు ఆమెను సాయిబాబా వ్రతమును 9 గురువారములు ఆచరించమని ఉపదేశించినాడు. వ్రత సమయమునందు పళ్ళు పానీయములు లేక ఒక పూట ఆహారము మాత్రమే భుజించాలని ఆదేశించాడు. సాధ్యమైతే సాయిబాబా మందిరానికి వెళ్లి ప్రార్థించాలని లేదా గృహంలో సాయి పూజను ఆచరించి 9 గురువారాలు తన శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా నిర్దేశించబడిన నియమాలను అనుసరించి బీదలకు అన్నదానం గావించి 5 మందికి లేక 11 మందికి శ్రీ సాయి వ్రత పుస్తకాలను ఉచితంగా వితరణ గావించాలి. ఈ వ్రత ఆచరణ చాల మహత్వపూరితమైనది. మరియు కలియుగానికి చాల యుక్తమైనది. ఈ వ్రతము భక్తుని కోర్కెలను తీర్చును. కానీ భక్తునికి సాయినాథునిపై ప్రగాఢ విశ్వాసం మరియు భక్తి కలిగి ఉండాలి. ఏ భక్తుడైతే ఈ వ్రతమును నియమానుసారంగా భక్తిశ్రద్ధలతో ఆచరించునో అతని సమస్త కోరికలు ప్రార్థనలు సాఫల్యం గావించును అని సాధువు కోకిలకు చెప్పెను. కోకిల గూడా ఈ నవ గురువార వ్రతమును ఆచరించాలన్న దీక్షను గైకొని నిర్దేశించబడిన సమయానుసారంగా బీద సాదలకు అన్నదానం గావించి సాయివ్రత పుస్తకములను తొమ్మిదవ గురువారం ఉచితంగా వితరణ గావించి వ్రత దీక్షను పూర్తిగావించినది. అలా కొన్ని రోజులు గడిచిన పిమ్మట ఆమె కష్టాలన్నీ మాయమైనవి. గృహంలో సుఖ శాంతి వెలిసినది. మహేష్ యొక్క కలహ స్వభావం శాశ్వతంగా అంతరించినది. అతని వ్యాపారం సజవుగా కొనసాగింది.



# ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలో రిటైల్ షాప్ లు, కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంకులను స్థానిక మండల వ్యవసాయ అధికారి వై.కాంతమ్మతో కలిసి ఇంటర్నల్ స్క్వాడ్ అనకాపల్లి అసిస్టెంట్ డ్కెరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ ఎం.రామారావు సందర్శించి రికార్డులను పరిశీలించారు. అన్ని ఎరువులు షాప్ల కాలపరిమితి, అమ్మకాలు, గోడౌన్ లో నిల్వలను తనిఖీ చేసి ఈ - పాస్ మిషన్ లో నిల్వకు గోడౌన్ లో నిల్వకు తేడాలను తనిఖీ చేసి అందరూ షాప్ బయట బోర్డు లు పెట్టి రోజు వారి ధరలు రాయాలని సూచన చేశారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 'టీచర్స్ డే' సందర్భంగా ఉపాధ్యాయులకు ఘన సన్మానాలు




అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా అన్నవరం గ్రామంలో స్దానిక లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో "టీచర్స్ డే" సందర్భంగా లైన్స్ క్లబ్ భవనం నందు విశ్రాంత ఉపాధ్యాయులు డి.వి.ఎస్.జె. రమణమూర్తి, సూర్యనారాయణ (రవి మాస్టారు),కందర్ప శ్రీరామ చంద్ర మూర్తి, చాడ. శ్రీనివాసరావు, పి.ఎస్.ఎన్. రాజు,పడాల సత్యనారాయణ అదేవిధంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రామ్మోహన్ రావు,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఘంటసాల.వెంకట్, దేవస్థానం హైస్కూల్ ఇంచార్జ్ హెడ్మాస్టర్ ప్రసాద్ లను లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పి.సునీత రాజ్, సెక్రటరీ పి.గుర్రాజు,ట్రెజరర్ పి. నానాజీ లు ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు డొంకాడ.గిరి,ఏ సత్తిబాబు,పి.జానకి దేవి, ఎన్.ఎస్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మూలా నక్షత్రం సందర్భంగా

# కనకదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో శ్రీ సత్యదేవుని తొలి పావాంచ వద్ద కొలువై యున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున అనగా సోమవారం చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ఆలయ అర్చకులు చల్లపల్లి ప్రసాద్ శర్మ,కూచిభట్ల.ప్రసాద్, ప్రయాగ. రాంబాబు,వడలి.నరసింహమూర్తి మరియు వేద పండితులు,అర్చకులు తదితరులు హెూమం ను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. పండితులు గణపతి పూజ,పుణ్యా హవాచనము అనంతరం అమ్మవారికి చండీ,సప్తపతి పారాయణములు,మూల మంత్ర జపములు పఠించారు.అనంతరం 11 గంటలకు పవిత్ర హెూమ గుండంలో సుగంధ ద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

# దేశం గర్వించదగ్గ ఆదర్శమూర్తులు సర్వేపల్లి, మదర్ థెరీసా

భీమునిపట్నం : విజయ భాను న్యూస్ : దేశం గర్వించదగ్గ ఆదర్శమూర్తులు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ,మధర్ థెరీసా లని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు అన్నారు. సోమవారం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, మధర్ తెరీసా వర్ధంతి సందర్బంగా భీమిలి జోన్. టిడిపి 3వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్బంగా గంటా నూకరాజు మాట్లాడుతూ ముందుగా ప్రతీ గురువుకు ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు అని చెప్పారు. సర్వేపల్లి గౌరవ ప్రధమైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి అంచెలంచెలుగా ఎదిగి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని చేపట్టి, ఉపాధ్యాయ వృత్తికే ఎంతో గౌరవం తెచ్చారని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన సేవలకు గాను భారతరత్న బిరుదు కూడా ఇచ్చి ఈ దేశం గౌరవించిందని అన్నారు. . అదేవిధంగా మధర్ తెరీసా ఈ దేశానికి చేసిన సేవ ప్రతీ భారతీయుడి హృదయాన్ని తాకేవిధంగా ఉంటుందని,ఆమె జీవితంను ఈ దేశానిక్టే త్యాగం చేసిన త్యాగమూర్తి అని చెప్పారు .కలకత్తా నగరంలో మురికివాడలో అట్టడుగున ఉన్న పౌరులకు ఎన్నో రకాలుగా సేవలందించారని చెప్పారు. అందుకుగాను మధర్ తెరీసా కు ఈ దేశం ఎన్నో బిరుదులతో సత్కరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి డీ పీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, సంకురుబుక్త జోగారావు, కొక్కిరి అప్పన్న, అప్పికొండ నూకరాజు, కె.ఎస్. ఆర్. కృష్ణారావు, వియ్యపు పోతురాజు, వాసుపల్లి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన డిఇ రమణమూర్తి



పరవాడ (విజయభాను న్యూస్) : వెన్నెలపాలెం వైయస్ అర్ డిజిటల్ గ్రంధాలయం బిల్డింగ్ నిర్మాణ పనులును క్వాలిటీ డిపార్టుమెంట్ డిఇ రమణమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అభివృద్ధిపనుల్లో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించా లని అన్నారు. ఈ కార్యక్రమంలో జెఇ రవి కుమార్, పరవాడ మండల పిఅర్ ఎఇ గండి రామారావు, వెన్నలపాలెం ఉపసర్పంచ్ వెన్నల సన్యాశి రావు (భూపతి), వర్క్ ఇన్స్ పైక్టర్లు రాము, తులసి తథితర్లు పాల్గొన్నారు.

# 62వ వార్డులో ఘనంగా అన్న సమారాధన



ములగాడ (విజయభాను న్యూస్): శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయకపూజ మహెూత్సవాలు సందర్భంగా సోమవారం పారిశ్రామిక ప్రాంతం 62వ వార్డు దుర్గనగర్ లో గణేష్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు పి.జి.వి.ఆర్ నాయుడు (గణ బాబు) ముఖ్య అతిథులుగా విచ్చేసి అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను పాటించా లని, వాటి ఔన్న త్యాన్ని బావి తరాలకు తెలియ జేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి మాలినాయుడు, తెదేపా నాయకులు నీలాపు జోజి, కోరుమిల్లి రాము, మురళి, గంగాధర్, నర్సింగ్రావు, శ్రీను, చంద్ర శేఖర్, గణేష్ ఫ్రెండ్స్ సభ్యులు స్థానిక మహిళలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## గొన్నా కళాశాలలో

# 7న మెగా జాబ్ మేళా

### గొన్నా కళాశాల సెక్రటరీ హేంచంద్ నాయుడు



పరవాడ (విజయభాను న్యూస్) : గొన్నా ఇనిస్టిట్యూట్ అఫ్ ఇన్ఫర్మేషన్ ఎండ్ టెక్నాలజికల్ సైన్సెస్ "(గిట్స్) కళాశాల విశాఖపట్నం మరియు "వికాస "ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాము అని గొన్నా కళాశాల సెక్ర్యటరీ గొన్నా హేంచంద్ నాయుడు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఇండిగోలో (లోడర్ /డ్రైవర్), ట్రిగిలో (సిఏడిడిజైనర్ సిఐయస్ ఇంజనీర్), శ్రీరామ్ లైఫ్ లో (క్రెడిట్ కార్డు ఎగ్జిక్యూటివ్), హనీ గ్రూపులో (సేల్స్ ఎగ్జిక్యూటివ్), హుండాయామొబైల్స్ లో (టెక్నీషియన్), పిలికింటన్ మ్యాన్ ప్యాచరింగ్ కంపెనీలో (టెక్నీషియన్), హెచ్ డిఎఫ్ లైఫ్ లో క్రెడిట్ కార్డు ఎగ్జిక్యూటివ్ ఐసిఐసి బ్యాంక్ మేనేజర్ ,సినియర్ మేనేజర్ ,డెక్కన్ కెమికల్స్ ట్రైనీ ,జియో ఫైబర్ ఉద్యోగాలుకు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతాయి అని తెలిపారు. ఈ ఉద్యోగాలకు పదోతరగతి నుండి డిగ్రీ వరకు ఉత్తీర్ణులైన (18-35) సంవత్సరం లోపు అభ్యర్థులు అర్హులుఅన్నారు. ఈ ఉద్యోగాలకు నెలకు 10000/- నుండి 20000/-వరకు జీతం, ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, మరియు రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలు బట్టి ఉంటుంది అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 7వ తేదీ బుధవారం గిట్స్ కళాశాల విశాఖపట్నం వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్ జిరాక్స్ తో హాజరు కావలెను మరిన్ని వివరాలకు 9866693423, 96428 29352 నంబర్లకు, www.vikasajobs.com సంప్రదించ వలెను అని కోరారు.

# అమ్మనాన్నల తర్వాత స్థానం గురువులకు ఉంది సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : అమ్మనాన్నల తర్వాత స్థానం గురువుకే ఉందని సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అన్నారు. సోమవారం స్థానిక భవితా కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు.

# ఏయూ ఆచార్యులకు బెస్ట్ అకడమీషియన్ అవార్డుల ప్రధానం

## సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు



అవార్డులు సాధించిన విద్యార్థులతో వీసీ ప్రసాద రెడ్డి తదితరుల

ఏయూ (విజయభాను న్యూస్) : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏయూ ఆర్ట్స్ కళాశాల వద్దనున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. సర్వేపల్లి నడయాడిన పుణ్య భూమిగా ఏయూ నిలుస్తుందన్నారు. ఏయూ సెనేట్ మందింరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐదుగురు ఆచార్యులకు బెస్ట్ అకడమీషియన్ అవార్డులను అందజేశారు. న్యాయ కళాశాల నంచి ఆచార్య వి.విజయలక్ష్మి, ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఆచార్య కె.రమా సుధ, ఫార్మశీ కళాశాల నుంచి ఆచార్య ఏ.క్రిష్ణ మంజరి పవార్, సైన్స్ కళాశాల నుంచి ఆచార్య పి.శ్యామల, ఆర్ట్స్ కళాశాల నుంచి ఆచార్య టి.షారోన్‌రాజులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ బెస్ట్ అకడమీషియన్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అవార్డులు మనపై మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. జాతీయ స్థాయిలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్ అవార్డును సాధించడం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆచార్య కె.సమత, ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి, ఆచార్య కె.ఈశ్వర్ కుమార్‌లు అవార్డులను సాధించడం గర్వకారణమన్నారు. విద్యార్థులను నిరంతరం అభ్యాసకులుగా మార్చాలని సూచించారు. క్రమశిక్షణ విద్యలో భాగమన్నారు. నిరంతరం కష్టించే తత్వం కలిగి ఉండాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి ఆచార్యులు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య ఎస్.కె భట్టి, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, డీన్‌లు, అధికారులు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని శ్రీ గాయత్రి దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన ఈరోజు శ్రీ గాయత్రి దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్ణ మార్కెట్ ఏరియాలో 1979లో ఆర్ వి కాలేజ్ అండ్ కాన్వెంట్ స్థాపించి మురికివాడలో ఉన్న పిల్లలకు విద్య యొక్క ఆవశ్యకతను తెలియజేసి ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో డాక్టర్లుగా లాయర్లుగా ఇంజనీర్లుగా కలెక్టర్లుగా తయారుచేసిన ఆర్ వి కాలేజ్ ప్రిన్సిపల్ ఆర్ వి గోవిందరావు నాయుడు గారిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శ్రీ గాయత్రీ దేవి విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగింది ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడనేవాడు విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఏ విధంగా తీర్చిదిద్దగలడో ప్రత్యక్షంగా నిరూపించిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారిని ఆయన జన్మదిన ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మన భారతదేశం యొక్క అదృష్టమని తెలియజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ మరియు ట్రస్ట్ కోశాధికారి కొణతాల హరిత మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులను మీరే భారతదేశానికి పునాదిని విద్యార్థులందరూ సర్వేపల్లి రాధాకృష్ణ గారిని ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో కూడుకున్న విద్యనభ్యసించి దేశానికి మంచి పౌరులుగా తయారవ్వాలని తెలియజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో స్కూల్లో అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషిచేసిన టీచర్ కు ప్రతి సంవత్సరిస్తున్న కీర్తిశేషులు చిట్టి రాణి మెమోరియల్ అవార్డు ఈ సంవత్సరానికి గాను ఎల్ స్వాతికి ముఖ్య అతిథులు చేతుల మీదుగా నగదు బహుమతి తో పాటు అవార్డ్ అవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎస్ మంగ సుబ్బలక్ష్మి పద్మజ ఎల్ స్వాతి జ్యోతి రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఈ నెల7 లోగా ఈకెవైసి చేయించుకోవాలి



సబ్బవరం(విజయభాను న్యూస్) : ప్రభుత్వం అమలు చేస్తున్న పి ఎం కిసాన్ పథకం లబ్ధిదారులు ప్రభుత్వం నుండి సహాయం పొందడానికి తప్పనిసరిగా ఈ కేవైసి చేయించుకోవాలని మండల విశాఖ సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు జి. మణిక్యాంబ తెలిపారు. మండలంలోని తవ్వవాని పాలెం లో గల రైతు భరోసా కేంద్రాల్లో లబ్ధిదారులకు ఈ కేవైసీ వ్యవసాయ సహాయకుల ద్వారా చేసుకోవాలని తెలిపారు.పలు గ్రామాల్లో ఇంకా ఈ కేవైసీ చేయించుకోవాల్సిన రైతుల జాబితాలను సచివాలయంలో ప్రదర్శించడమే కాకుండా వాలంటీర్ల ద్వారా రైతులకు సమాచారం అందజేయడం జరిగిందన్నారు.

రైతు భరోసా కేంద్రంలో గాని, మీ సేవ కేంద్రం లో గాని ఈ కేవైసీ శత శాతం నమోదు చేసి రైతులందరికీ లబ్ధి పొందే విధంగా కృషి చేస్తున్నామన్నారు.ప్రతి రైతు తమ ఆధార్ నెంబరు మరియు ఫోన్ నెంబర్ను రైతు భరోసా కేంద్రము లో గాని, మీసేవ కేంద్రానికి గానీ తీసుకొని వెళ్లి ఈ కేవైసీ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.వర్షపాతం సాధారణ స్థాయి కంటే తక్కువగా ఉండటంతో చెరువుల్లో నీటి నిల్వలు లేకపోవడంతో వరి నాట్లు ఆలస్యం అయిందన్నారు. అదేవిధంగా రైతులందరూ విధిగా వారు వేసుకున్న వరి పంటకు గాని ఇతర పంటలకు గాని గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ పంట నమోదు ను ఈ నెల7తేదీ లోగా తప్పనిసరిగా చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్య క్రమంలో స్థానిక వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ, ఎ ఈ ఓ బాలరాజు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జెజెఎమ్ పనులును పరిశీలించి అర్ డబ్లూయస్ ఎఇ షణ్ముఖ



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలము వాడచీపురుపల్లి పంచాయితీ పరిధిలో గల విసన్నపేటలో జరుగుతున్న ఇంటింటికోళాయి (జలజీవన్ మీషన్) పనులును అర్ డబ్లూయస్ ఎఇ షణ్ముఖ సోమవారం పరిశీలించారు.కొళాయి ట్యాప్ ద్వారా నీరు వస్తున్న తీరును పరిశీలించారు. ఇంటింటి కోళాయి పనుల్లో నాణ్యీతా ప్రమాణాలు పాటించాలానీ సూచించారు. పనులు త్వరితగతంగా పూర్తిచేయాలానీ కంట్రాక్టర్ ను అదేశించారు.ఎఇ షణ్ముఖ విజయభాను ప్రతినిథితో మాట్లడుతూ విసన్నపేట జలజీవన్ మిషన్ (ఇంటింటి కొళాయి)పనులుకు పన్నెండున్నర లక్షల రూపాయాలు మంజూరు అయ్యాయి అని తెలిపారు. ఇప్పటి వరుకు కంట్రాక్టర్ కు ఎటువంటి బిల్లులు చెల్లించలేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో చీపురుపల్లి గ్రామకార్యదర్శి మురళీధర్ పట్నాయక్ ,వాలెంటర్లీ తథితర్లు పాల్గోన్నారు.

## విద్యార్థుల సమగ్ర వికాసానికి

# డీఎస్సీ ప్రసాద్ కృషి మరవలేనిది

### - ఉపాధ్యాయుల్లోనే మేధావి డిఎస్ఎస్ ప్రసాద్

### - గురుపూజోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఉపాధ్యాయులంటే కేవలం విద్యావేత్తలకే కాకుండా విద్యార్థుల మన వికాసానికి వాళ్ల సమగ్ర అభివృద్ధికి బాటిల్ వేసేలా ఉండాలని అటువంటి వారిలో మొదటిగా చెప్పుకోదగిన వ్యక్తి డి ఎస్ ఎస్ ప్రసాద్ అని విద్యార్థులు కొనియాడారు. సోమవారం టీచర్స్ డే సందర్భంగా విద్యార్థులందరూ కలిసి ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పేరుకే హాయ్ రా ఇంగ్లీష్ ప్రొఫెసర్ కానీ అన్ని సబ్జెక్టుల మీద పట్టు ఉన్న ఉపాధ్యాయులు డిఎస్ఎస్ ప్రసాద్ అని విద్యార్థులు కొనియాడారు. ప్రసాద్ సార్ నిరంతర పర్యవేక్షణలో తాము ఉన్నతమైన చదువులు చదువుకోగలిగామని అలా చదువుకోవడానికి కావలసిన రూట్ మ్యాప్ ప్రసాద్ సారు మాకు ఇచ్చారని విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ 60వ వార్డులో జెడ్సీ విస్తృత పర్యటన



ములగాడ (విజయభాను న్యూస్): జీవీఎంసీ 60వ వార్డులో జీవీఎంసీ జోన్ - 5 కమీషనర్ ఆర్జీవీ క్రిష్ణ సోమవారం విస్తృతంగా పర్యటించారు. అశోక్ నగర్ కి చెందిన ఓ అధికారపార్టీ నాయకుని ఖాళీ స్థలాలు తన ఇంటికిరువైపులా ఉన్నాయని ఆ స్థలాలలో ఒకవైపు గుర్రం శాలను, మరోవైపు స్విమ్మింగ్ పూల్ ను దశాబ్ద కాలం క్రితం తాత్కాలికంగా నిర్మించాడని అప్పటి నుండి ఆ ప్రాంతంలో ఎటువంటి శుభ్రత పాటించకుండా ఉండడం వలన ఆ స్థలాలలో చెత్తా, చెదారం పేరుకుపోయి చుట్టుప్రక్కల ప్రజలకు అనేక వ్యాధులు ప్రబలుతున్నాయని 63-1-115 అనే ఇంటినెంబర్ గల యజమాని గున్నా అప్పలరాజుతో పాటు స్థానిక ప్రజలు ఇటు కార్పొరేటర్ కు, అటు జెడ్సీకి ఫిర్యాదు చేయడంతో ఈ పర్యటన జరిగినట్లు తెలుస్తుంది. ముందుగా జెడ్సీ, కార్పొరేటర్ సచివాలయ సిబ్బంది ఫిర్యాదు వచ్చిన ప్రదేశానికి వెళ్ళి చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ఆ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతూ చెత్తా చెదారాలతో నిండి ఉండడంతో వెంటనే ఆ రెండు స్థలాలలో ప్రభుత్వ స్థల బోర్డులను అమర్చాలని జెడ్సీ సంబందిత అధికారులను ఆదేశించారు. తదుపరి గౌరీదేవి ఆలయం వీధిలో పర్యటన చేస్తుండగా సుమారు వందమంది కొండవాలు ప్రాంతం మహిళలు వచ్చి తమ వాహనాల పార్కింగ్ కు ఈ స్థలాన్ని ఉపయోగిస్తుంటే కొంతమంది ఈ రహదారితో ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు తమ రాజకీయ పలుకుబడితో తమ వాహనాలను పార్కింగ్ చేయకుండా అడ్డుకుంటున్నారని గతంలో నిర్మాణం చేపట్టిన గోడను కూడా వారి పలుకుబడితో సగం వరకూ వచ్చేసరికి నిలిపివేయించి ఆ స్థలాన్ని కబ్జా చేసి తమకు పార్కింగ్ లేకుండా చేస్తున్నారని మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందించిన జెడ్సీ వెంటనే సగం వరకూ నిర్మించిన గోడను చివరి వరకూ నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్న వారు ఎంతటివారైనా, ఏ హెూదాలో ఉన్నా క్షమించేది లేదని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం డెంగ్యూ నివారణపై మలేరియా విభాగం నిర్వహించిన అవగాహణ సదస్సులో వారు పాల్గొని సీజనల్ వ్యాదుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు అర్ధమయ్యేరీతిలో వివరించారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ సురేష్ , వాటర్ వర్క్స్ ఎఇ కనకరాజు, వార్డు ఇన్ చార్జ్ శానిటరీ ఇనిస్పెక్టర్ సత్యనారాయణ, మలేరియా ఇనిస్పెక్టర్ రవికుమార్ తదితరులతో పాటు సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విఆర్ఎలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

### సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య డిమాండ్..



అనంతగిరి (విజయభాను న్యూస్): గిరిజన సంఘం కార్యాలయంలో విఆర్ ఎలతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ తో ఈ నెల 20న చలో పాడేరు జయప్రదం చేయాలని కోరారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కార్మికులకు అన్యాయం చేస్తుందని తెలిపారు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను జగన్ ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తుందని తెలిపారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని పించన్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులతో కలిసి భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విఆర్ఎలు కేత లింగమూర్తి కే మహేష్ కొరుబారికి అమ్మలు బి, గంగులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా కామిరెడ్డి గంగరాజు



ఉపాధ్యాయుడు గంగరాజుకు అవార్డు అందజేస్తున్న దృశ్యం

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా మాకవరపాలెం మండలం జంగాలపల్లి ఎంపియుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు కామిరెడ్డి గంగరాజుకు సోమవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని

అనకాపల్లిలో జిల్లా కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి, ఎంపి భీశెట్టి సత్యవతి, డిఇఒ లింగేశ్వర్‌రెడ్డి, అనకాపల్లి ఎంపిపి సూరిబాబు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. అనంతరం గంగరాజు దంపతులను ఘనంగా సన్మానిచారు. ఈ సంద ర్భంగా గంగరాజును మండల ఎంఇఒ, ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందించారు.

# ఉత్తమ మండల విద్యాశాఖ అధికారణిగా సునీత

### ఎంపీ, కలెక్టర్ చేతులుమీదగా అవార్డు అందజేత

### ఎమ్ఇఒ సునీతకు పలువురు అభినందనలు వెల్లువ





పరవాడ (విజయభాను న్యూస్) : ఉత్తమ మండల విద్యాశాఖ అదికారణిగా ఎమ్ సునీతకు అవార్డు లభించింది. ఈమేరకు సోమ వారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అనకాపల్లి జిల్లా అనకాపల్లి పట్టణంలో పెంటకోట ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సత్యవతమ్మ ముందుగా ఎంపీ సత్య వతిమ్మ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. తదనంతరం ఎంపీ సత్యవతిమ్మ, మరియు కలెక్టర్ రవి సుభాష్ చేతుల మీదుగా పరవాడ విద్యాశాఖ అదికారణి ఎమ్ సునీతను ఉత్తమ మండల విద్యాశాఖ అదికారణిగా అవార్డు లభించినందుకు గానూ సునీతను ఘనంగా దుశాలువాతో సత్కరించి ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. పరవాడ మండల ములో గల పలు వురు నాయకులు, అదికారులు ఎమ్ ఇఒ సునీతకు అభినందనలు తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ , డీఈవో లింగేశ్వర రెడ్డి ,ఎంపీపీ గొర్లె సూరిబాబు , జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బీశెట్టి వరాహ సత్యవతి , వివిధ మండలాల ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యాలయానికి, కేటాయించిన భూమి రైతులకు అప్పగించాలి

### ఆ భూమిని ఏళ్ల తరబడి సాగు చేస్తున్న రైతులకు పట్టాలి ఇవ్వాలి



అల్లూరి జిల్లా, విజయభాను న్యూస్, పాడేరు : తాము సాగు చేస్తున్న సాగు భూమిని, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి కేటాయించడం. దారుణమని, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేతి నుండి వెంటనే తమ భూములు తమకు ఇప్పించాలని, ఈరోజు పాడేరు గిరిజన సంఘం కార్యాలయం నుండి భూ పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో పాడేరు మెయిన్ రోడ్డు పాత బస్టాండ్ మీదుగా బాధిత రైతులు నినాదాలతో భారీ ర్యాలీ గా పాడేరు తహసిల్దార్ కార్యాలయం లో వెళ్లి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ పాడేరు మండల కార్యదర్శి ఎల్ సుందర్రావు సభా అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలికి లక్కు, పాడేరు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కూడ రాధాకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ అమర్ లు మాట్లాడుతూ: నడిమివిధి, బీమసింగి, ఉబ్బెటి పుట్, గ్రామ రైతులు, సాగు చేసుకుంటున్న 50 సెంట్లు సాగు భూమిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మించడానికి రైతుల సాగు భూమి కేటాయించడం చాలా దుర్మార్గం అని ,




తమ తాతల కాలం నుండి తాము ఇప్పటి వరకు ఆ భూములో సాగు చేస్తున్నామని కరోనా వచ్చిన ఏడాది నుంచి ప్రస్తుతం సాగు చెయ్యకుండా వదలేసామని,దినే ఆసరాగా తీసుకుని పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అధికార మదంతో నన్నేవారు ఏమి చెయ్యాలేరనే అహంకారంతో "కనీసం మాకు చెప్పకుండా" తహశీల్దార్ తో కుమ్మక్కై ఒక పార్టీ కార్యాలయ నిర్మాణానికి సుమారుగా 50 సెంట్లకుపైగా కేటాయించుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.అదే ఎమ్మెల్యే భూమిని ఓటు వేసిన ప్రజాలమేగా మమ్మల్ని ఏమి చేయద్దని మేముఅక్రమించు కొంటే ఊరుకొంటాదా...?అని ప్రశ్నించారు. తనకోక న్యాయం..! మాకొక న్యాయమా..?ఇప్పటికైనా అధికార మదం విడనాడి మా భూములు మాకు ఇవ్వాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం పాడేరు తహసిల్దార్ కార్యాలయం డిటి గారికి వినతి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మువ్వల లక్ష్మణరావు, సతీష్,సుమన్, సన్యాసిరావు, బలన్న,సోమన్న,, పొల్లన్న ఉబ్బెటి పుట్టు,నడిమి వీధి గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ద్వారా భారీగా ఉద్యోగాల కల్పన : సీఎం జగన్

తాడేపల్లి, : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోర్డ్(ఎస్ఐపీబీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోకి మరిన్ని పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.

కొత్తగా ఏర్పాటు చేయనున్న కంపెనీలు వైఎస్సార్ జిల్లా కొప్పర్తిలో కాసిస్ ఇ-మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. రూ. 386.23 కోట్లను కంపెనీ పెట్టుబడిగా పెట్టనున్నది. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ బస్సుల తయారీకోసం రూ. 286.23 కోట్లు, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలకోసం రూ.100 కోట్ల పెట్టుబడి. తొలివిడతలో అత్యాధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని వేయి ఎలక్ట్రిక్ బస్సులు తయారుచేయాలని లక్ష్యం. 1200 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు కల్పించనున్నారు. కాకినాడ ఎస్ఈజెడ్‌లో లైఫిజ్ ఫార్మా యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. లైఫిజ్ ఫార్మా మొత్తంగా రూ.1900 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీంతో 2వేలమందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు కల్పించునున్నారు. ఏప్రిల్ 2024 నాటికి కంపెనీ ఏర్పాటు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏపీఐ డ్రగ్ తయారీలో చైనా దిగుమతులపై ఆధారపడకుండా.. స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. పరిశ్రమ కోసం ఇప్పటికే 236.37 ఎకరాలను కంపెనీ సేకరించింది. మెటలార్జికల్ గ్రేడ్ సిలికాన్, పాలీ సిలికాన్, ఫ్లోట్, రోల్డ్ గ్లాసెస్ తదితర వాటి తయారీ కోసం పరిశ్రమతోపాటు సోలార్ విద్యుత్ ప్రాజెక్టును ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది. ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో మొత్తంగా రూ.43,143 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ కంపెనీ ద్వారా 11,500 మందికి ప్రత్యక్షంగా, 11 వేలమందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. నెల్లూరు జిల్లా రామాయపట్నం వద్ద 5,147 ఎకరాల్లో తయారీ పరిశ్రమ, దీంతోపాటు 50 గిగావాట్లు, 10 గిగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టులను నెలకొల్పనున్నారు. కృష్ణా జిల్లా మల్లవల్లిలో అవిశా ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ మెగా ఫుడ్‌పార్క్‌ను ఏర్పాటు చేయనుంది. అవిశా ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 150 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో, 2500 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించనున్నాయి.

# నాడు - నేడు పనులు వేగవంతం గావించాలి

## - జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నాడు - నేడు ద్వారా చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో నాడు - నేడు ద్వారా చేపట్టిన వివిధ పనుల పురోగతిపై జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్ తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరైన స్కూల్ బిల్డింగ్ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వై.ఎస్.ఆర్. పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలలో ఆలసత్వం వహిస్తే కఠిన చర్యలు చేపడతామన్నారు. అదే విధంగా కొత్తగా మంజూరైన ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేయాలని రోడ్లు , భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. అంగన్ వాడీ బిల్డింగ్ ల మరమ్మత్తులు, నూతన భవనాల నిర్మాణాలు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని పంచాయితీ శాఖ అధికారులను ఆదేశించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం, వై.ఎస్.ఆర్. జల కళ మరియు జలజీవన్ మిషన్ అమలు తీరు గురించి సంబంధిత అధికారులను కలక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ గృహ నిర్మాణాల వివరాలను గృహ నిర్మాణాల శాఖ ప్రాజెక్టు డైరక్టర్ శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్టోబరు 31 నాటికి ఏ లబ్దిదారుని గృహ నిర్మాణం బేస్మెంట్ లెవెల్ కన్నా తక్కువ ఉండరాదని, అందుకు అనుగుణంగా సొంతంగా గృహాలు నిర్మించుకున్న లబ్దిదారులతో పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని జిల్లా కలక్టర్ ఆదేశించారు.

అదే విదంగా డిశంబరు 20 నాటికి లబ్దిదారుల గృహ నిర్మాణాలు పూర్తి కావాలని అందుకు ప్రతి నెల టార్గెట్ నిర్ణయించుకొని పని చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరక్టర్ శోభారాణి, డ్వామా, జి.వి.ఎం .సి. మరియు సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.

# సింహగిరి కొండపై అప్పన్న తిరునామాల ఏర్పాటు



సింహాచలం, (విజయభాను న్యూస్) : :శ్రీశ్రీశ్రీ వరహా లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం లో శ్రీ స్వామి వారి కొండపై గల సత్తమ్మ తల్లి గుడి దగ్గరలో దాతల సహకారముతో ఏర్పాటు చేసిన తిరునామాలను దేవస్థానం ఇఓ శ్రీయుత దర్భముళ్ళ భ్రమరాంబ అత్యంత వైభవంగా ప్రారంభం చేశారు. ఇది నగరం లో అనేక ప్రాంతాల ప్రజలకు కనిపిస్తుందని ప్రధానంగా మాధవధార పోర్ట్ ఏరియా ఇలా పలు ప్రాంతాల వైపు స్పష్టంగా కనిపిస్తుందని ఇఓ తెలిపారు. దీని నిర్మాణం కోసం సుమారు 6 లక్షల రూపాయలు ఖర్చు అయ్యిందని దాతలు దాత కోట్ని ఈశ్వరరావు భార్య సీతారత్నం నాగేశ్వరరావు లక్ష్మీబాయి దంపతులు జ్ఞాపకార్థం మూడు లక్షల రూపాయలు అందించగా, స్వామి వారి తిరునామమునకు అవసరమగు ఎల్ఈడి లైటింగ్ సమకూర్చారు. మరోదాత గాదిరాజు ప్యాలెస్ అధినేత గాదిరాజు రామకృష్ణరాజు మరో మూడు లక్షలు ఎల్ఈడి లైటింగ్ కు విరాళంగా ఇచ్చి మొత్తం గా ఆరు లక్షల వ్యయముతో కొండపైన శ్రీ స్వామివారి తిరునామమును ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పునరుద్ధరణ చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఆలయ ఇంచార్జి ప్రధాన అర్చకలు ప్రసాదా చార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధర్మకర్తలు దినేష్ రాజు గంట్ల శీను బాబు శ్రీదేవి వర్మ వంకాయల సాయి నిర్మల రాజేశ్వరి రామలక్ష్మి దాతలు గాదిరాజు రామకృష్ణరాజు కోట్ని ఈశ్వరరావు వారి కుమారులు యశోద కిరణ్, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని నగర్ మేయర్ గోలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. సోమవారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తో కలసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాద్యాయ వృత్తికే వన్నె తెచ్చిన రాజ నీతిజ్ఞుడే కాకుండా అత్యంత క్లిష్ట కాలంలో ప్రధానులకు మార్గ నిర్దేశం చేసేవారని పేర్కొన్నారు. 1962వ సంవత్సరం ఆయన పుట్టిన రోజున జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని, ఉపాద్యాయ వృత్తి నుండి భారత ప్రధమ పౌరునిగా ఎదిగారని కొనియాడారు. ఆయనకు భారత ప్రభుత్వం భారత రత్న బిరుదు ఇచ్చిందని తెలిపారు. ఆయన అడుగుజాడలలో నేటి



ఉపాధ్యాయులు నడవాలని, ఉపాధ్యాయులను బ్రహ్మతో పోల్చే గొప్ప సంప్రదాయం మన దేశంలోనే వుందని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుట ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, డిఇఓ శ్రీనివాస రావు, డిసిఆర్ ఫణిరాం తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతికి అధ్యాకులే మూల కారణం

## గీతంలో ప్రఖ్యాత శాస్త్రవేత్త పద్మశ్రీ పి.బలరాం




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గడిచిన ఏడు దశాబ్దాల కాలంలో దేశం శాస్త్ర, సాంకేతిక, ఆర్థిక రంగాలలో పురోభివృద్ధి సాధించడం వెనక సమర్థవంతమైన మానవ వనరులను దేశానికి అందించిన అధ్యాపకులే మూలకారణమని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రఖ్యాత ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ మాజీ డైరక్టర్ ప్రొఫెసర్ పి.బలరామ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం తేది: జరిగిన వేడుకలలో ఆయన పాల్గొని స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పించిన అనంతరం ప్రసంగించారు. బోధన, పరిశోధన ఒకే నాణేనికి రెండు వైపుల వంటివని అద్యాపకులు నిరంతర విద్యార్థిగా ఉన్నప్పుడే ఉత్తమ బోధన, పరిశోధన సాధ్యపడతాయన్నారు. ప్రకృతిని మించిన గురువు ఎవరూ లేరని శాస్త్రపురోభివృద్ధి, మతాలు, భౌగోళిక రాజకీయాలు ఎన్ని ఉన్నప్పటికి ప్రకృతి నుంచి వచ్చిన కోవిడ్-19ను ముందుగా అర్థం చేసుకోలేక పోయాయన్నారు. చుట్టూ ఉన్న ప్రపంచాన్ని చదవడం, కొత్త విజ్ఞానాన్ని ఆవిష్కరించ గలగడం ద్వారా విశ్వవిద్యాలయాలలోని అధ్యాపకులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చునని సూచించారు.

గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ కాలానుగుణ మార్పులను అర్థం చేసుకుని ఎదగడం ద్వారా అద్యాపకులు బోధన, పరిశోధనలలో రాణించవచ్చునన్నారు. కోవిడ్-19 తదనంతరం ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మనుగడ ప్రశ్నార్థంగా మారిందని తిరిగి విద్యార్థులను తరగతి గదిలో నిలకడగా కుర్చోబెట్టడం సవాలుగా మారిందిన ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయంగా ఎదగడానికి గీతం అధ్యపకుల సహకారం అవసరమన్నారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొపెసర్ దయానంద సిద్దవట్టం మాట్లాడుతూ అధ్యాపకులు అందించే స్ఫూర్తి ఒక్కోసారి విద్యార్థులను ఉన్నత శిఖరాల వైపు ప్రయాణించేలా చేస్తుందన్నారు. అధ్యాపకుల మధ్య విజ్ఞాన వినిమయం, చర్చ నూతన ఆవిష్కరణలకు దారితీస్తాయని పేర్కొన్నారు.

గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ వందన సమర్పణ చేశారు. ఉపాద్యాయ దినోత్సవంలో భాగంగా గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ సీనియర్ ప్రొఫెసర్ వై.వి.ఎస్.ఎస్.వరప్రసాద్‌ను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సన్మానించారు. నాలుగుదశాబ్దాలుగా గీతంలో సేవలందిస్తున్న రామస్వామి నాయుడుకు అవార్డు అందించారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, ప్రొఫెసర్ జయశంకర్‌వారియర్, ప్రొఫెసర్ బి.గీతాంజలి, కళాశాల డీన్‌లు, డైరక్టర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెందుర్తి ఎమ్మెల్యేకి స్వరూపానందేంద్ర ఆశీస్సులు



ఋషికేష్ (విజయభాను న్యూస్): ఋషికేష్ లో చాతుర్మాస్య దీక్ష నిర్వహిస్తున్న విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను సోమవారం పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ కలిసారు. శ్రీ శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరుల పీఠార్చనలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించి పీఠాధిపతుల ఆశీస్సులు అందుకున్నారు. ఎమ్మెల్యే అదీప్ రాజ్ వెంట పెందుర్తి ప్రాంత ప్రముఖులు పలువురు పీఠాధిపతులను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.

# అప్పన్న హుండీ లెక్కింపు1 కోటి12లక్షల ఆదాయం



సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి హుండీ లెక్కింపు సోమవారం నిర్వహించగా 19 రోజులకు నగదు: రూ.1.12.96.196/- లు, సగటు ఆదాయం 1 రోజుకు రూ.5.94 లక్షలు చొప్పున హుండీ ఆదాయం వచ్చినదికానుకల రూపములో - బంగారం:0.061 .000 గ్రాములు, - వెండి: 8 కేజీల 500 గ్రాములు భక్తులు హుండీ ద్వారా సమర్పించుకున్నారు. విదేశీ ద్రవ్యం ఆస్ట్రేలియా 20 డాలర్స్ కెనడా 20 డాలర్స్ యూఎస్ఏ 78 డాలర్స్ సింగపూర్ రెండు డాలర్స్ మలేషియా 2Rm యునైటెడ్ అరబ్ ఎమిరాట్స్ 10 కత్తర్ సెంట్రల్ బ్యూరో 53 రియల్ లభించాయి. శ్రీ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారి ఆధ్వర్యంలో హుండీ కౌంటింగ్ జరిగింది ఈ కౌంటింగ్ లో ఏసీ ఆఫీస్ నుండి బర్ల ప్రసాద్ ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు దినేష్ రాజు శ్రీదేవి వర్మ సువ్వాడ శ్రీదేవి వంకాయల సాయినిర్మల దొడ్డి రమణ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రాజు రాంబాబు ఏఈ లు ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారులు పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెంలో అర్ధరాత్రి కాల్పుల కలకలం

కోనసీమ: రావులపాలెంలో ఆదివారం రాత్రి కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఫైనాన్స్ వ్యాపారి సత్యనారాయణరెడ్డిపై ఇద్దరు దుండగులు దాడి చేశారు. ఈ క్రమంలో ఆయన కుమారుడు ఆదిత్యరెడ్డి దుండగులను ప్రతిఘటించారు.

దీంతో దుండగులు గాల్లోకి కాల్పులు జరిపారు. బాధితులు కేకలు వేయడంతో వారు అక్కడి నుంచి పరారయ్యారు. దుండగులు పారిపోతుండగా వారి వద్ద నుంచి ఓ సంచి పడిపోయింది.

దాన్ని పరిశీలించగా అందులో 2 నాటు బాంబులు, జామర్ ఉన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com